ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఏప్రిల్ 13, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## రాష్ట్రపతికీ 3 నెలలే



- బిల్లులపై ఆలోపు నిర్ణయం తీసుకోవాలి
- స్పష్టమైన గడువు నిర్దేశించిన సుప్రీంకోర్టు
- లేదంటే రాష్ట్రాలు కోర్టులను ఆశ్రయించవచ్చు
- ఈ విషయమై రాష్ట్రపతికి వీటో అధికారాల్లేవు
- ఆ నిర్ణయాలు న్యాయసమీక్షకు అతీతం కావు
- తమిళనాడు గవర్నర్ కేసులో చరిత్రాత్మక తీర్పు
- రాష్ట్రపతికి గడువు నిర్దేశించడం ఇదే తొలిసారి

న్యూఢిల్లీ: గవర్నర్ల నుంచి ఆమోదం నిమిత్తం రాష్ట్రపతి వద్దకు వచ్చే బిల్లుల విషయమై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వాటిపై రాష్ట్రపతి మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాల్సిందేనని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌కు సంబంధించిన కేసుపై ఇటీవల వెలువరించిన తీర్పులో ఈ మేరకు స్పష్టం

(మిగతా 2వ పేజీలో)

## 3 మండలాల్లో భూభారతి

పైలట్ ప్రాజెక్టుగా రేపు ప్రారంభం



- జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు
- ప్రజల సందేహాలు నివృత్తి చేయాలి.. వారి సూచనల మేరకు భూభారతి
- పోర్టల్‌ను బలోపేతం చేయాలి
- రైతులకు, ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పోర్టల్ ఉండాలి
- వేగంగా అది అందుబాటులోకి రావాలి
- భూభారతి సమీక్షాసమావేశంలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలోని వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, భూ లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా తీసుకొస్తున్న భూ భారతి పోర్టల్‌ను తొలుత పైలెట్ పద్ధతిలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 14వ తేదీ నుంచి ఈ పోర్టల్ అమల్లోకి రానున్న సంగతి తెలిసిందే. కాగా దీనిని ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని మూడు మండలాల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మండలాల్లో అమలు సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు స్వీకరించి పోర్టల్‌ను మరింత బలోపేతం చేసి, ఆ తర్వాత రాష్ట్రమంతా అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో భూ భారతి, హౌసింగ్ శాఖలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. భూ భారతి ప్రారంబోత్సవం అనంతరం రాష్ట్రంలోని 3 మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని, ఆయా మండలాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలు, రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సదస్సుల్లో వ్యక్తమయ్యే సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని సూచించారు. ఈ మండలాల్లో నిర్వహించిన అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ సదస్సులు నిర్వహించాలని, ప్రజల సలహాలు,

(మిగతా 2వ పేజీలో)



## గుండెపోటుతో వనజీవి రామయ్య కన్నుమూత

మొక్కల ప్రేమికుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య ఈ తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన వయసు 85 సంవత్సరాలు. జీవితమంతా మొక్కలు నాటి పెంచిన ఆయన ఇంటి పేరే వనజీవి అయింది. రామయ్య స్వగ్రామం ఖమ్మం జిల్లాలోని రెడ్డిపల్లి. కోటికిపైగా మొక్కలు నాటిన రామయ్య సరికొత్త రికార్డు సృష్టించారు. 2017లో రామయ్యను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది.



## మేమంతా ఒక్కటే.. విబేధాలు లేవు

: కేంద్ర మంత్రి బండి సంజయ్

## రైతుమేళాను రైతులు సందర్శించాలి: తుమ్మల






నేషనల్ హెరాల్డ్ కేసు..

## 700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఇడి రెడీ

## కంచ భూముల తనఖాలో చీకటి కోణం

తనఖా పెట్టామని అసెంబ్లీలో చెప్పారు
తాకట్టు పెట్టుకోలేదంటున్న ఐసిఐసిఐ
ఇంతకీ ఆ భూములను ఎవరికి తనఖా
పెట్టినట్లు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు ప్రశ్న'





## బాండ్ల నిధులు ప్రజాసంక్షేమానికే

- టీజీఐఐసీ ద్వారా రూ.8,476 కోట్లు సేకరించాం
- ఆ నిధులన్నీ సంక్షేమ పథకాలకే ఖర్చు చేశాం
- కంచ గచ్చిబౌలి భూములు సర్కారువేనని సుప్రీంకోర్టు తేల్చింది
- నకిలీ వీడియోలతో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ధ్వజం

# సంస్థాన్‌లో వైభవంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర

## వీర హనుమాన్‌కి స్వాగతం పలికిన సంస్థాన్ గ్రామ ప్రజలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో శంకరానంద స్వామి ఆశ్రమం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి. హనుమంతుని ప్రతిమను ప్రత్యేకంగా పూలతో అలంకరించి, రథంపై పెట్టి శోభాయాత్రను ప్రారంభించారు. శోభ యాత్రకు సంస్థాన్ నారాయణపురం మండల యువకులు, ప్రముఖ నాయకులు హాజరయ్యారు. సంస్థాన్ నారాయణపురం గ్రామ పురవీధుల గుండా హనుమాన్ శోభయాత్ర ప్రారంభమైంది సంస్థాన్ గ్రామ ప్రజలు వీర హనుమాన్ కి ఘనంగా స్వాగతం పలికారు ఈ హనుమాన్ శోభాయాత్రలో కాషాయ తల పాగాలు చుట్టి ఆకర్షణగా గెలిచిన, గోల్లూరి శివానంద్ సాగర్, కట్ట తరుణ్, ముష్కి రక్షిత్ రెడ్డి, గురునాథ్, మండల గ్రామ యువజన సంఘాల నాయకులు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు







## పాటి మిది ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ శోభ యాత్ర

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 12 : శ్రీ చౌటుప్పల్ పాటి మిది ఆంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ అధ్యక్షులు సంధగళ్ళ నాగరాజు గౌడ్, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనంతరం సందగళ్ళ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఆంజనే యస్వామి దేవాలయం నుండి ప్రారంభమైన శోభయాత్ర సీతారామచంద్ర స్వామి దేవాల యం వరకు ఘనంగా శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్,14వార్డు కౌన్సిలర్ సందగాళ్ళ విజయ, సతీష్ గౌడ్, చౌటుప్పల్ ప్రముఖులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బత్తుల విప్లవ్ గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్,బొడిగే బాలకృష్ణ, గుజ్జల సురేందర్ రెడ్డి, బొబ్బిళ్ళ మురళి, పస్తం గంగ రాములు, పాశం సంజయ్ బాబు, కాసుల వెంకటేష్ గౌడ్, ఉడుగు శ్రీశైలం,బోమిరెడ్డి వెంకటరెడ్డి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది కిషోర్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ?

బాధ్యతలు చేపట్టాక 2024 జులైలో తొలిసారి ఇరువురూ భేటీ అయ్యారు. అప్పట్లో ప్రజాభవన్ లో జరిగిన ఈ సమావేశంలో విభజన సమస్యలపై చర్చలు జరిపారు. విడిపోయి పదేళ్లయినా చట్ట ప్రకారం జరగాల్సిన పంపకాలు పూర్తికాకపోవడంపై ఇరువురు ముఖ్యమంత్రులు దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు. అయినప్పటికీ ఇంకా పరిష్కృతం కాని సమస్యలపై తాజాగా మరోమారు భేటీ కావాలని ఏపీ సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ముఖ్యమంత్రుల భేటీకి సంబంధించి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## రైతుమేళాను రైతులు సందర్శించాలి: తుమ్మల

హైదరాబాద్: ఈ నెలలో ప్రతి జిల్లాలో రైతు మేళాలు నిర్వహిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుమేళా సందర్శించి పలు స్టాళ్లను తుమ్మల పరిశీలించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రైతు మహోత్సవంలో తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రైతుమేళాను ప్రతి రైతు సందర్శించాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు సాగు దిశగా రైతుల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా సేంద్రీయ ఎరువులు వాడాలని తెలియజేశారు. అనంతరం ఆయన హైదరాబాద్ నుంచి ఖమ్మం బయలు దేరారు. వనజీవి రామయ్య కన్నుమూయడంతో ఆయన కుటుంబ సభ్యులను తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించనున్నారు.

## మేమంతా ఒక్కటే.. విబేధాలు లేవు

### : కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్: గత కొంతకాలంగా ఎమ్మెల్యే రాజాసింగ్.. కేంద్ర మంత్రి బండి సంజయ్ మధ్య విబేధాలు ఉన్నాయంటూ పుకార్లు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పుకార్లకు బండి చెక్ పెట్టారు. రాజాసింగ్‌తో తనకు ఎలాంటి విబేధాలు లేవని బండి స్పష్టం చేశారు. హిందుసమాజ సంఘటితం కోసం పోరాడే నేత రాజాసింగ్ అంటూ ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి బండి ఆకాశ్‌పురిలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తామంతా ఒక్కటే అని.. తమ మధ్య విబేధాలు లేవని పేర్కొన్నారు. హెచ్‌సియు భూముల బ్రోకర్ ఎవరో కెటిఆర్ బయటపెట్టాలని అన్నారు. అవినీతి ఆధారాలు బయటపెట్టే దమ్ము కెటిఆర్‌కు లేదా అని ప్రశ్నించారు.

## కంచ భూముల తనఖాలో చీకటి కోణం

### ::: ఎక్స్ వేదికగా హరీశ్‌రావు ప్రశ్న'

హైదరాబాద్ : టి జిఐఐసి ద్వారా 400 ఎకరాలు తన ఖా పెట్టి రుణం పొందామని అసెం బ్లీలో తాను అడిగిన ప్రశ్నకు ప్రభు త్వం సమాధానం చెప్పిందని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. తాము ఆ భూమిని తనఖా పెట్టుకోలేదని ఐసిఐసిఐ బ్యాంకు చెబుతోందని, మరి ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభు త్వం ఎవరి వద్ద తనఖా పెట్టి నట్లు..? అని ఎక్స్ వేదికగా ప్రశ్నిం చారు. రేవంత్ తన బ్రోకర్ కంపెనీ లకు తనఖా పెట్టారా..? అని నిలదీ శారు. 400 ఎకరాల తనఖా విష యంలో దాగి ఉన్న చీకటి కోణం ఏ మిటో చెప్పాలని, ప్రభుత్వం దీని మీ ద శ్వేత పత్రం విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐసిఐసిఐ బ్యాంకు వివరణ, తనకు ప్రభుత్వ ఇచ్చిన సమాధానం కాపీలను ఎక్స్‌లో ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

# 14 నుంచి భూభారతి



సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, రెవెన్యూ ఉన్నతాధికారులు పలువురు పాల్గొన్నారు.

**అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇళ్లు కేటాయించాలి**

అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ శాఖ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని, అర్హులనే ఎంపిక చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహసీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని, ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లైతే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని సూచించారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుకు మంజూరైన ఇంటిని అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని చెప్పారు. సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

## బాండ్ల నిధులు ప్రజా సంక్షేమానికే

అనుగుణంగా 37 అంతర్జాతీయ సంస్థల నుంచి టీజీఐఐసీ ద్వారా బాండ్ల రూపంలో రూ.9,995 కోట్లు సేకరించాలని నిర్ణయించి ఇప్పటివరకు రూ. 8,476 కోట్లు సేకరించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానికి చెందినవని సుప్రీంకోర్టు తేల్చాక ఇంకా వివాదం చేయడం ఏమిటన్నారు. రూ.5,200 కోట్ల భూమిని రూ.30,000 కోట్లుగా చూపిస్తున్నారని బీఆర్‌ఎస్ నేతలపై మండిపుడ్డారు. సీబీఆర్‌ఐ అనుబంధంగా ఉన్న ఇన్‌సాల్వెన్సీ అండ్ బాంకురప్ట్సీ ఈ భూమి విలువను రూ.23,000 కోట్లుగా నిర్ధారించగా దీన్ని సెబీ, ఆర్‌బీఐ కూడా ధ్రువీకరించాయని తెలిపారు. టీజీఐఐసీ ద్వారా సేకరించిన నిధులను రైతుభరోసా, రుణమాఫీ, సన్న బియ్యం కొనుగోలు వంటి ప్రజా సంక్షేమ పథకాల కోసమే ఉపయోగించినట్లు శ్రీధర్‌బాబు చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 10.09% వడ్డీకి నిధులు సేకరించగా కాంగ్రెస్ ప్రభుత్వం 9.35% వడ్డీకే సముకూర్చిందని తెలిపారు. మర్చంట్ బ్యాంకర్ మధ్యవర్తిగా ఉండి ఫండ్స్‌ను జమచేసి బాండ్స్‌ను ఇన్వెస్టర్ వద్దకు తీసుకెళ్తారని, సెబీ నిబంధనల మేరకే మర్చంట్ బ్యాంకర్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంకుతో సంబంధం లేదని, ఎల్%-%1 బిడ్డర్‌గా బ్యాంకర్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం 4,600 ఎకరాలు సేకరించినప్పుడు పట్టాదారు పాసుపుస్తకాలతో రిజిస్ట్రేషన్లు చేయించారా? అని ప్రశ్నించారు. రాయదుర్గం, ఖానామెట్, కోకాపేట, నార్సింగి, మోకిలలో వందల కోట్ల విలువైన భూములను అమ్మేశారని, అప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. తొమ్మిదేళ్ల క్రితం రాజస్తాన్‌లో మృతిచెందిన జింక పిల్లను హెచ్‌సీయూలో చనిపోయినట్లు, ఏనుగులు అక్కడ సంచరిస్తున్నట్లు ఏఐ ఫొటోలు, వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు: వెంకయ్య నాయుడు



హైదరాబాద్: సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. తిరుపతిలో నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. కొన్ని పార్టీలు జమిలి ఎన్నికలను వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమి లేదని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని తెలియజేశారు. జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందని, అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేక పోతున్నాయని చెప్పారు. అధికారం పోతే కొన్ని పార్టీలు సంయమనం కోల్పోతున్నాయని, పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

## కూతురు ప్రేమ వివాహం.. తండ్రి ఆత్మహత్య

### అయినా తాను తిరిగి రానని చెప్పిన కూతురు

### నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో ఘటన



చిట్యాల: కూతురు ఇంటి నుంచి వెళ్లిపో యి ప్రేమ వివాహం చేసుకోవటంతో మనస్తాపానికి గురైన తండ్రి గడ్డి నిర్మూలన మందు తాగి ఆత్మహ త్య చేసుకున్నాడు. నల్లగొండ జిల్లా చిట్యాలలో ఈ ఘటన జరిగింది. చిట్యాలకు చెందిన రెముడాల గట్టయ్య (46) కూతురు (18) మార్చి 8వ తేదీ నుంచి కనిపించకుండా పోయింది. దీంతో గట్టయ్య ఫి ర్యాదుతో చిట్యాల పోలీసులు మిస్సింగ్ కేసు నమో దుచేశారు. అయితే, ఇంటినుంచి వెళ్లిపోయిన 3 రోజుల తర్వాత ఎస్పీ కార్యాలయానికి వెళ్లిన గట్టయ్య కూతురు.. తాను ఊదరి యాదగిరి అనే యువకుడిని ప్రేమ వివాహం చేసుకున్నానని, తన కుటుంబ సభ్యుల నుంచి రక్షణ కల్పించాలని కోరింది. ఈ విషయాన్ని పోలీసులు గట్టయ్యకు చెప్పారు. దీంతో తన కూతురితో ఒక్కసారి మాట్లాడించాలని గట్టయ్య చిట్యాల పోలీసులను వేడుకున్నాడు. అందుకు పోలీసులు నిస్సహాయత వ్యక్తంచేయటంతో నెల రోజుల నుంచి గట్టయ్య పలువురు పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్నాడు. అయినా తనకు న్యాయం జరగటం లేదన్న మనోవేదనతో శుక్రవారం మధ్యాహ్నం చిట్యాల పట్టణ శివారులోని తన వ్యవసాయ భూమి వద్ద గడ్డి నివారణ మందు తాగాడు. గట్టయ్యను కుటుంబ సభ్యులు హైదరాబా ద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. గట్టయ్య మృతి విషయం తెలియగానే శనివారం ఉదయం చిట్యాల పోలీస్‌స్టేషన్ వద్దకు మృతుడి బంధువులు, కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున చేరుకొని నిరసనకు దిగారు. దీంతో నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు అక్కడికి చేరుకుని గట్టయ్య కూతురుతో ఫోన్‌లో మాట్లాడారు. తండ్రి మృతి విషయం తనకు తెలిసిందని, అయినా ముంబైలో ఉన్న తాను తిరిగి రానని కరాఖండిగా చెప్పింది. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు నిరసనను విరమించారు.

## సాహెబ్ నగర్ హనుమాన్ విగ్రహం వద్ద ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- హనుమంతుడికి అభిషేకం, హోమం చేసిన అభయాంజనేయ కమిటీ ఫౌండర్ చైర్మన్ కొత్త అంబిక శ్రీధర్ గౌడ్ దంపతులు**



ఎల్బీనగర్, 12 ఏప్రిల్:హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆంజనేయస్వామి ఆలయాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలి వచ్చి ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.యువకులు భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. సాహెబ్ నగర్ అభయాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న భారీ హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయ కమిటీ ఫౌండర్ చైర్మన్ కొత్త అంబికా శ్రీధర్ గౌడ్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి అభిషేకం, ఆకు పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అభయాంజనేయ కమిటీ ఫౌండర్ చైర్మన్ కొత్త శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా సాబ్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు, ఆకు పూజలతో పాటు భారీ హనుమంతుని విగ్రహానికి కులమాలలు అలంకరించినట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారని, త్రినేత్రం ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో త్వరలో జరగబోయే జాతరను మరింత కన్నుల పండుగగా నిర్వహించడానికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తానని గుర్తు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో సాహెబ్ నగర్ గౌడ సంఘం అధ్యక్షులు కొత్త మహేష్ గౌడ్, అభయాంజనేయ కమిటీ సభ్యులు కొత్త రవీందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, వికాస్ గౌడ్, మల్లేష్ గౌడ్, యంజాల బిక్షపతి, శివ, లిఖిత్ గౌడ్, బిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగా వైభావం గా హనుమాన్ జయంతి.

కోరుట్ల వార్త మిర్రర్ ఏప్రిల్ 12..హనుమాన్ జన్మ దినోత్సవ సందర్భంగా కోరుట్ల కాల్వ గడ్డ ప్రాంతం లోని శ్రీ రామేశ్వరాలయం లో భారతీయ సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పాలెపు రాజేశ్వర శర్మ వైదిక నిర్వహణలో వీర విజయ హనుమాన్ కి విశేష పూజలు జరపడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పిట్ట పరంధం, ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ, కోశాధికారి ఎక్కల దేవి గోపాల్ సలహాదారులు ఎంబెరి అమర్నాథ్, సంకు మనోహర్, గుడిసె శ్రీనివాస్ ఆకాష్ మహిళలు భక్తులు పాల్గొన్నారు



## శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భరతనాట్యం నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. బెంగళూరు నుండి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి శ్రీమతి రమ్య శ్రీనివాస తన భరతనాట్య ప్రదర్శనలో బ్రోచేవారు ఎవరో కీర్తనం, వర్ణం మరియు జాన్పూరీ తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నాట్యధార స్కూల్ అఫ్ డాన్స్ గురువర్యులు శ్రీమతి హారిణి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన లో వరవీణా, ఆంఘికం భువనం, పుష్పాంజలి, కేరళ నృత్యం, జతిస్వరం, భాగ్యదాలక్ష్మి, భావయామి రఘురామమ్ అంశాలను అక్షర, ద్రితి, సంవేద్య, ఆధ్య, శాన్వి, సరయు, శ్రీప్రేక్ష, శ్రీనిక, ఆరుషి, ఆరాధ్య, వైష్ణవి, ప్రగతి, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ క్రియాశీలక సభ్యుల సమావేశం...

## శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సప్తగిరి ఎన్ క్లేవ్, మదీనగూడ లో

హఫీజ్ పెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ హఫీజ్ పెట్ డివిజన్ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది , సమావేశానికి డివిజన్ ఇంచార్జ్ శ్రీ అరుణ్ కుమార్ బీజేపి సీనియర్ నాయకులు శేరిలింగంపల్లి అసెంబ్లీ పాల్గొని ,మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి,రానున్న రోజుల్లో డివిజన్లో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలు, సంస్థాగత విషయాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి క్రియాశీలక సభ్యులు మహేష్ యాదవ్ , కోటేశ్వరరావు , అజిత్ సేనాపతి ,రమణయ్య , రవి గౌడ్ , పృథ్వీ కాంత్ గౌడ్ , పవన్ కుమార్ , సత్యనారాయణ రాజు, రాధాకృష్ణ , నిర్మల , పావని , రవి ముదిరాజ్ , శ్రీనివాస్ యాదవ్ , కృష్ణంరాజు ,కృష్ణయ్య , రామ్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , నవీన్ , సుబ్బారావు ,శివాజీ , రాజ్ కుమార్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మాదాపూర్ వార్త మిర్రర్ : హనుమాన్ జయంతి పర్వదినంను పురస్కరించుకుని హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో.. అక్కడ హనుమంతుడు ఉంటాడు. ఆయనను మించిన భక్తుడు లేడంటూ శ్రీ రామచంద్రుడు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి హనుమంతుడు అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా రామాయణానికి ఓ నిండుదనాన్ని తీసుకు వచ్చాడు. సుగ్రీవుడిలో కదలిక తీసుకు వచ్చి అతని సైన్యాన్ని ముందుకు నడిపించడంలోనూ ... లంకలో ఉన్న సీతమ్మవారి ఆచూకీ తెలుసుకోవడంలోను ... వారధి నిర్మించడంలోను ... యుద్ధరంగాన లక్ష్మణుడు మూర్చ పోయినప్పుడు 'సంజీవిని' పర్వతాన్ని పెకిలించి తీసుకు రావడంలోను హనుమంతుడు కీలకమైన పాత్రను పోషించాడు. అందుకే హనుమంతుడులేని రామాయణాన్ని అస్సలు





ఊహించలేం అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్, రఘునాథ్, లక్ష్మణ్ గౌడ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి మండలం బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా వల్లపు మాధవరావు నియామకం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కార్యాలయం లో శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన వల్లపు మాధవరావు కు శేరిలింగంపల్లి మండల బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం ను అందజేశారు. ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడతూ. సుదీర్ఘ కాలం నుండి పోరాటాలు చేసి విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో అవకాశాల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి మన హక్కులను సాధించుకున్న . మనం ఇప్పుడు అదే స్ఫూర్తి తో రాజకీయంగా చట్ట సభలో మన జనాబా దామాషా ప్రకారము అవకాశాల కోసం సంఘటిత మై కలసికట్టుగా పనిచేయాలని తెలిపారు. యువకుడు మాధవరావు శేరిలింగంపల్లి మండలం లో బిసి లను సమన్వయపరచి అవగాహన కల్పించి బిసి ల మధ్య ఐక్యత కోసం పనిచేయాలని తెలిపారు. అనంతరం మాధవ రావు మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగూరు. శ్రీనివాస్ యాదవ్, భేరి రాంచందర్ యాదవ్, ఆర్.కె సాయన్న, బొమ్మ కంటి సందీప్ కుమార్, యం.డి గౌస్ ఖాన్, ఎస్ ప్రసాద్, టి శ్రీనివాస్, టి. ఏడుకొండలు, జే. రవి, జల్లే విజయ్ కుమార్ నాయకులు, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ వల్ల పేదల ఆదాయం ప్రతినెల ఆధా అవుతుంది

మిర్యాలగూడ, ఏప్రిల్ 12:-( వార్త మిర్రర్)నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామం, లక్ష్మి పురం గ్రామంలో మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామాలలో సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి శనివారం సహపంక్తి భోజనం చేశారూ. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉందని అడగడంతో గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయేవాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నామని, అలాగే నెలకు 15 వందల నుంచి 2 వేల రూపాయలు వరకు ప్రతీ నెల ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేసారు? ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపునిండా తృప్తిగా తింటున్నానని చెప్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## గర్భిణీలు, బాలింతల పౌష్టికాహారం వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

మిర్యాలగూడ ఏప్రిల్ 12:-( వార్త మిర్రర్)ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని, చిల్లాపురం సెక్టార్ శ్రీనివాస నగర్ అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని శనివారం షెడ్యూల్ ప్రకారం ఐసీడీఎస్ పీఓ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోషన్ ట్రాకర్ లో లబ్ధిదారుల మాడ్యూల్ ను పరిచయం చేశారు. గర్భిణులు బాలింతలు స్వయంగా తమంతట తాము ఓటిపి ద్వారా అంగన్వాడీ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం గూర్చి వివరించారూ. కౌమారబాలికలు, సంరక్షకులతో సమావేశం ఏర్పాటు చేసి హ్యాండ్-ఆన్ డేమోనిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు 1000 రోజుల ప్రాముఖ్యతను గూర్చివ్యక్తిగత పరిశుభ్రతను గూర్చి పౌష్టికాహార ప్రాముఖ్యతను గూర్చి అంగన్వాడీ కేంద్రానికి వచ్చి ప్రతీ గర్భిణి, బాలింత ఆరోగ్యలక్మి ఒక పూట సంపూర్ణ భోజనం అంగన్వాడీ కేంద్రంలోనే తిని వెళ్లాలని ప్రాముఖ్యతను తెలిపారూ. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఆర్.వాణిఅంగన్వాడీ టీచర్లు దుర్గా భవాని, శంకరమ్మ, పద్మ, ఏఎన్ ఎం జయరాణి ఆశ కార్యకర్త కుమారి, గర్భిణులు, బాలింతలు, స్థానిక మహిళలు, కిశోర బాలికలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రను ప్రారంభించిన్న శ్రీ కమలానంద భారతి స్వామీజీ

### హాజరైన హిందూ సంఘాల నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 12 ...

శ్రీ వీర హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ లోని హనుమాన్ దేవాలయం నుండి నిర్వహించినటువంటి శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రను పరమ పూజ్య శ్రీ కమలానంద భారతి స్వామీజీ హాజరై యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ , భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ , గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, వివిధ క్షేత్రాల నాయకులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఐకెపి కేంద్రాల్లో ధాన్యం బస్తాలు లారీలో లోడ్ చేస్తుండగా కూలి హమాలీలకు తీవ్ర గాయాలు



మిర్యాలగూడ, (మాడుగులపల్లి) 12:-( వార్త మిర్రర్)-ఐకెపి కేంద్రంలో ధాన్యం బస్తాలను లారీలో లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బస్తాలు కూలి ముగ్గురు హమాలీలకు తీవ్ర గాయాలైన ఘటన మాడుగులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో శనివారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని పాములపహాడ్ గ్రామ ఐకెపి కేంద్రంలో రైతుల ధాన్యం కాంటా అనంతరం బస్తాలను లారీలు లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బస్తాలు కూలి అదే గ్రామానికి చెందిన హమాలీలు ఏర్పుల లింగయ్య, గండమల్ల కృష్ణయ్య, బొల్లెద్దు వెంకన్న అనే ముగ్గురి హమాలీలకు తీవ్ర గాయాలపాలయ్యారు. రు. ముగ్గురిలో గండమల్ల కృష్ణయ్య లారీపై నుండి కింద పడిపోవడంతో క్రింద లారీ వద్దకు ధాన్యం బస్తాలను మోసుకొస్తున్న లింగయ్య, వెంకన్నలపై బస్తాలు ఒక్కసారిగా మీద పడి పోవడంతో ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. మిగతా హమాలీలు వెంటనే గమనించి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ లో సూర్యాపేటకు తరలించారు.



## దేవతాలగుట్ట శ్రీ స్వయంభూ ఆంజనేయ స్వామి సేవలో మాజీ మేయర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 12 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లోగల దేవతాలగుట్ట శ్రీ స్వయంభూ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలో పాల్గొన్న లిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చిగిరింత దయాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి, నాయకులు జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు.



## అనాజీపురంలో కన్నుల పండుగగా స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

### పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు. మంగళ వాయిద్యాల మధ్య ముల్లో కాదు దేవతలు చూస్తుండగా స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రముఖ నాయకులు భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ, స్వయంభు లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, బొల్లెపల్లి అరవింద్, నీలం సుదర్శన్, గోదా మల్లయ్య, ఎదునూరి లింగయ్య, మాణిక్యం, రాచమల్ల సందీప్, మా గోల్డ్ శివ, శ్రీరామ్ శరత్, బాత్క నవీన్, దేవర బోయిన జంగయ్య, కొండల్ లింగస్వామి, అభినయ్, మహేష్, ఎదునూరి నరేష్ తదితరులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు



## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం

### ఆహ్వాన పత్రాన్ని అందించిన ఆలయ చైర్మన్ రాజు యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ భువనగిరి మండలం బొమ్మలరామారంలో జరిగే శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకుల శ్రీనివాస్ కు ఆహ్వానం అందించిన. మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ భైరబోయిన రాజు యాదవ్, సభ్యులు ప్రవీణ్ యాదవ్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ బొమ్మలరామారంలో ప్రతి సంవత్సరం వైభవంగా జరిగే శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకుంటానని తెలిపారు. శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంతో ప్రజలు సుఖశాంతులతో, వ్యవసాయాలు, వ్యాపారాలు, విద్యా ,ఉపాధి గ్రామాల్లో అభివృద్ధి చెందుతాయని అన్నారు

## హనుమాన్ దేవాలయాల్లో పూజలు నిర్వహించిన..యల్మటి అమరేందర్ రెడ్డి,



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 12 ... మహేశ్వరం నియోజకవర్గం లోని బాలాపూర్ దేవతలగుట్ట శ్రీ హనుమాన్ దేవాలయం, కొత్తపేట్ మరియు వెంకటాపురం ప్రసన్న అంజనేయుల స్వామి దేవాలయాలలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల పాల్గొని ప్రత్యేక పూజ చేసిన టీపీసీసీ కార్యదర్శి యల్మటి అమరేందర్ రెడ్డి, అనంతరం అన్నదాన కార్యక్రమాలలొ పాల్గొన్నారుఈ కార్యక్రమం లొ వంగటి మధుసూదన్ రెడ్డి, సామ్ రెడ్డి నారాయణ రెడ్డి, సామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎలిమేటి చలపతి రెడ్డి, ఇరువంటి సురేష్, ఇరువంటి వీరేశ్, తేకుల శశిధర్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, సిల్వేరి సాంబ శివ, జె. రాజు, జె. ప్రవీణ్, మల్లేశ్ యాదవ్, విజయ్, శ్రీను, సంజు సింగ్, దండు విజయ్, దండు శ్రీనివాస్ పాల్గొన్నారు



## మద్ది ప్రభాకర్ రెడ్డి స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతు పనులు గుంతలు పూడ్చిన వారికి పలువురి ప్రశంసలు.!

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

హయత్ నగర్ ఆర్టీసీ డిపో రోడ్డు నిత్యం వాహనాల రద్దీగా ఉండే ప్రాంతం, రెండు నెలలుగా కొద్దిపాటి వర్షాలకి రోడ్డుపై నీళ్ళు నిలిచిపోయి పెద్ద గుంతగా ఏర్పడి వాహనాల రాకపోకలకు, పాదచారిలకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీ శ్రీనివాస కాలనీ బిఆర్ఎస్ నాయకులు మద్ది ప్రభాకర్ రెడ్డి జెసిబి సహాయంతో మట్టితో రోడ్డుమరమ్మతు పనులు చేపట్టారు. రోడ్డు మరవతు పనులు చేసిన వారిని వ్యాపారస్తులు, వాహనదారులు, కాలనీ ప్రజలు పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సామ పవన్ రెడ్డి, ధర్మారెడ్డి,తదితరులు రోడ్డు మరమతుల స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

# అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పెట్టాలి

### అధికార పార్టీ కోవర్టు జాజుల శ్రీనివాస్ గౌడ్

### యు పి ఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివశంకర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ తెలంగాణ అసెంబ్లీలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పెట్టాలని జనవరి 21న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి లేఖ ఇచ్చిన కల్వకుంట్ల కవిత మరియు కల్వకుంట్ల కవిత తో కలిసిపని చేస్తున్నటువంటి యు పి ఎఫ్ సంస్థ సభ్యులు జనవరి 21 నుండి నేటి వరకు సభలు, సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు ఎన్నో చేసినాము అయినా ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని పెట్టాలని పూనుకోకపోవడం బాధ వేస్తుంది కానీ, ప్రభుత్వం రెండు ఎకరాల్లో పూలే విగ్రహాన్ని పెట్టాలని నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము కానీ కచ్చితంగా అంబేద్కర్ స్థాయిలో పూలే విగ్రహాన్ని పెట్టాల్సిన అవసరం ఉంది, అసెంబ్లీలో చట్టాలు తయారు అయినటువంటి ఉన్నత సభలో బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఉన్నటువంటి పూలే విగ్రహం పెడితే బడుగు,బలహీన వర్గాలకు ఒక ధైర్యంగా ఉంటుంది కాబట్టి కచ్చితంగా ప్రభుత్వం పులే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేసే దిశగా పనిచేయాలని, అప్పటి వరకు కూడా మా కవితమ్మ తో పోరాటం మా (యూ పి ఎఫ్) పోరాటం ఆగదని తెలియజేస్తూ అదేవిధంగా బీసీలలో కొంత మంది నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ లాంటి నాయకులు కోవర్ట్ లాగా మారి గంట కో మాట పూటకో పార్టీ, ఏ పార్టీ అధికారం లో ఉంటే వాళ్ళకి కోవర్టు గా మారి ఉన్నారు నిజాయితీగా విగ్రహాలు ఏర్పాటు చేయాలి బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలి అదే విధంగా విద్యా బిల్లు ఉద్యోగ బిల్లు రాజకీయ బిల్లు వేరు వేరు బిల్లులు పెట్టాలని మాట్లాడి ప్రజలకు అన్ని విషయాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్న నాయకురాలు కల్వకుంట్ల కవిత మీద లేనిపోని వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ మీకు ఇది సమంజసం కాదు అలాంటి మాటలు మాట్లాడితే ఖబర్దార్ జాగ్రత్త అని బొల్ల శివశంకర్ అన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ల గురించి ఏ నాయకులు మాట్లాడిన స్వాగతిద్దాం గౌరవిద్దాం అలా చేస్తేనే మన ఆశయాలు నెరవేరుతాయి వ్యక్తిగత దూషణలకు పోతే అది వేరే విధంగా ఉంటుంది బీసీల గురించి మాట్లాడిన, పని చేసిన ఏ నాయకులైన మనము గౌరవిద్దాము ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వ్యక్తిగత ఆరోపణకు పోకుండా బీసీల సమాజం కోసం పనిచేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కి ఈ పత్రికాముకంగా తెలియజేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో పూలే విగ్రహాన్ని గురించి చర్చ పెట్టిందే కవితమ్మ, ఈరోజు ప్రభుత్వం రెండు ఎకరాల్లో పూల విగ్రహాన్ని పెట్టడం కోసం నిర్ణయం తీసుకోవడం ఇది ముమ్మాటికి కవితమ్మ విజయమే అని బొల్ల శివ శంకర్,ఎంఎస్ నరహరి అన్నారు

# మోత్కూర్ అభివృద్ధి అంశాలపై భువనగిరి ఎంపీతో కాంగ్రెస్ నేతల చర్చ

వార్తా మిర్రర్ మోత్కూరు ఏప్రిల్ 12జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ నేతృత్వంలో పెద్ద అంబర్‌పేట్‌లో ఎంపీ కార్యాలయానికి వెళ్లిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి నేతృత్వంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ సమక్షంలో, శనివారం కాంగ్రెస్ నాయకులు 34 వాహనాల్లో సుమారు 200 మంది పెద్ద అంబర్‌పేట్‌లోని భువనగిరి ఎం పి కార్యాలయానికి వెళ్లి మోత్కూర్ మండల సమస్యలు మౌలిక సదుపాయాల కొరత, తాగునీటి సమస్యలు, రహదారి పరిస్థితులు, వైద్య సేవలపై విస్తృతంగా చర్చ జరిపారు.ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అంశాన్ని ప్రస్తావించిన నాయకులు, గతంలో పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు, సామాజికంగా వెనుకబడ్డ వారికి ఇళ్లు కేటాయించాలని ఎం పి కి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితంగా సేవలందించిన కార్యకర్తలకు రాజీవ్ యువ వికాసం పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారుఎం పి స్పందిస్తూ, "కాంగ్రెస్ కార్యకర్తల నిబద్ధతను గుర్తించి, వారి హక్కులను రక్షించడానికి నేను కృషి చేస్తాను. మీరు లేవనెత్తిన ప్రతీ సమస్యపై సంబంధిత అధికారులతో మరియు పార్టీ పరిస్థితి గురించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ, అద్వకేట్ పర్రెపాటి యుగేందర్, మాజీ సర్పంచులు అంతటి నర్సయ్య,తండా సత్తయ్య,చేతరాసి వీరస్వామి, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,టౌన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మాజీ %పీూజ% కూర్మిళ్ల ప్రమీల,సోమనర్సమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు బండ విజయ్ రెడ్డి,పైళ్ల నర్సిరెడ్డి,మండల



ఉపాధ్యక్షుడు పామునుగుళ్ల రవి,తీగల నర్సింహ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్,ఆకుల వెంకటేశ్వర్లు,కారుపోతుల వెంకన్న గౌడ్,బుషిపాక నర్సింహ, మెంట నగేష్,కొనతం నరేందర్ రెడ్డి, పల్లెర్ల వెంకన్న,అవిశెట్టి కిరణ్,అంతటి వెంకటయ్య,బత్తిని శేఖర్,ఆకుల రవి,కస్తూరి వీరస్వామి, అంబటి సోమయ్య,కెమిడి సైదులు,చిరుమర్ధి యాదయ్య, గడ్డం లక్ష్మయ్య, మెంట సురేష్,కెమిడి మల్లేష్, కందుకూరి మురళి,కొల్లు రమేష్, కూరేళ్ల నవీన్,కూరేళ్ల కిరణ్,బీసు రాహుల్,తీగల వినోద్,పంతుల మహేష్, జిట్టా అంజయ్య, గడ్డం రమేష్, నల్ల రామనర్సయ్య,గణపాక నవీన్,రచ్చ శివ, వల్లమ్ దాసు నవీన్,భూపాల్,పాల్గొన్నారు...



## ముల్లోకాలు మురిసేలా నరసింహుని కళ్యాణం-భక్తితో పులకించిన అనాజిపురం

### హాజరైన జనగాం పాండు -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు. మంగళ వాయిద్యాల మధ్య ముల్లో కాదు దేవతలు చూస్తుండగా స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,భువనగిరి మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ, స్వయంభు లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, బొల్లెపల్లి అరవింద్, నీలం సుదర్శన్, గోదా మల్లయ్య, ఎదునూరి లింగయ్య, మాణిక్యం, రాచమల్ల సందీప్, మా గోల్డ్ శివ, శ్రీరామ్ శరత్, బాత్క నవీన్, దేవర బోయిన జంగయ్య, కొండల్ లింగస్వామి, అభినయ్, మహేష్, ఎదునూరి నరేష్ తదితరులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు



## బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగసభ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ ఇన్చార్జి భాస్కర్ రావు

మిర్యాలగూడ ఏప్రిల్ 12:-( వార్త మిర్రర్) బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 ఏళ్ళు పూర్తి చేసుకోని 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏప్రిల్ 27న ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం కెసిఆర్ తలపెట్టిన ఛలో వరంగల్ సభను విజయవంతం చేసేందుకు శనివారం మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డిలు వాల్ పోస్టర్స్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏప్రిల్ 27 న మిర్యాలగూడ నియోజకవర్గం అన్నీ గ్రామాల, పట్టణంలో అన్ని వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో యడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి.మగ్దూం పాషా,ఎండి. ఇలియాస్ ఖాన్, ఐల వెంకన్న, తలకొల శ్రీధర్రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఆర్.బీమ్లనాయక్, యర్రమళ్ళ దినేష్, గుడిసె దుర్గాప్రసాద్, లింగంపల్లి చిరంజీవి, గుండెబోయిన చందుయాదవ్, శిరసనగండ్ల ఈశ్వరచారి, పందిరి వేణు, కె.పట్టాభిరామ్, సిహెచ్ వేణుగోపాల్రావు, మండలోజు సైదాచారి ఉన్నారు.



## ఘనంగా తిరునగరు గంగాధర్ జయంతి నివాళులర్పించిన కుమారుడు మాజీ మున్సిపల్ చైర్మన్లు

మిర్యాలగూడ ఏప్రిల్ 12:-( వార్త మిర్రర్) కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమర యోధుడు, మాజీ సర్పంచ్ తిరునగరు గంగాధర్ జయంతి సందర్భంగా శనివారం గంగాధర్ కుటుంబ సభ్యులు, మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, మెరుగు రోశయ్య, ఆర్.భవానీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గంగాధర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నాయకులు డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్, సైదిరెడ్డి, ఎండి.ఖాదర్, రేపాల రమేష్, రాయపూడి భవాని, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ గంగాధర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ ఏప్రిల్ 12:-( వార్త మిర్రర్) స్వాతంత్ర్య సమర యోధుడు, కాంగ్రెస్ నాయకులు లు, మాజీ సర్పంచ్ తిరునగరు గంగాధర్ జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ పట్టణంలోని రౌండ్ వద్ద గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాధర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఇజ్రాయిల్, బంటు లక్ష్మీనారాయణ, బాసానిగిరి, ఎండి.మోయిజ్, షేక్ అబ్దుల్లా, పాతూరి ప్రసాద్ రావు, పాతూరి శరత్, శాగ జలంధర్ రెడ్డి, ఎండి. అజహరుద్దీన్, ఆరిఫ్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ యాదాద్రి బోనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తీన్మార్ మల్లన్న ఆవిష్కరించడం జరిగింది, అట్టి కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ పాల్గొనడం జరిగింది, అట్టి కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరివాడు కాదు, అంబేద్కర్ అందరివాడు, కానీ ఈరోజు అంబేద్కర్ ని కొన్ని కులాలకే పరిమితం చేశారు, సభండ వర్గ హక్కుల కోసం పోరాటం చేసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తడిత,పిడిత నిమ్న ,కుల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ దేశంలో కోట్లాది ప్రజల బానిస సంఖ్యలు తెంపింది బాబా సాహెబ్ అంబేద్కర్, అణగారిన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాటం చేస్తూ తన కుటుంబాన్ని, నలుగురు పిల్లలను పౌష్టికాహారం లేక చనిపోవడం జరిగింది, ఈరోజు ఒక స్త్రీ పార్లమెంట్లో అసెంబ్లీలో ఈ దేశానికి రాష్ట్రపతి అవుతుందంటే కారణం బాబా రాసిన రాజ్యాంగం తప్ప మరొకటి లేదు, ఈ దేశంలో బహుజన ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సాంఘిక సౌభ్రత్వత్వం, మనిషిని మనిషిగా గుర్తించింది రాజ్యాంగం వచ్చిన తర్వాతే అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ

### నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### ధైవభక్తి ఉన్నవారికే ఆలయ కమిటీలో స్థానం.. లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 12 ...ధైవభక్తి, దేవుడి పట్ల నమ్మకం ఉన్న వారికే ఆలయ కమిటీలో స్థానం కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

ఆర్కేపురం డివిజన్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు కావాలన్న ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గారు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నూతన పాలకవర్గ ఛైర్మన్ తాలటి. రమేష్ నేత సహా 13మంది సభ్యులు కలిసి కట్టుగా గుడి అభివృద్ధికి కృషి చేయాలని కిచ్చెన్న కోరారు. ఆర్కేపురం డివిజన్ లోని కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేఎల్ఆర్ సహా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామికి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత, మధుసూదన్ రావు, ధన్ రాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధి నిధులకై వినతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 12

రాయికల్ మండలంలోని రామాజిపేట్ గ్రామంలో గల శ్రీరామ ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్సి ఎల్.రమణ, జిల్లా బిజెపి పార్టీ ఇంచార్జ్ భోగ శ్రావణి లకు రామాజిపేట్ గ్రామస్థులు ఆదివారం వినతిపత్రం అందజేసారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోలరాజు, మాజీ ఎంపీటీసీలు బొమ్మకంటి మురళీధర్, అన్నపురం సత్యం గౌడ్, బెజ్జంకి మోహన్, ఆకుల మహేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చిరుధన్యాలు, స్థానిక ఆహార పదార్థాల పైన అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 12 జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామంలో మహిళా శిశు సంక్షేమశాఖ జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత అధర్యంలో చిరుదాన్యాలు (కొర్రలు, రాగులు, ఉదలు, అరికెలు, సామలు, సజ్జలు, జొన్నలు, అండ్రుకొర్రలు, మొదలైనవి) స్థానిక ఆహార పదార్థాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోషణ పక్షంలో భాగంగా శనివారం రోజు స్థానిక ఆహార పదార్థాలు, చిరుధన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యాలని షెడ్యూల్ రావడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ స్థానికంగా దొరికే ఆహార పదార్థాలు, చిరుధన్యాలను ప్రత్యక్షంగా చూపించి వాటితో ఏ ఏ అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయవచ్చునో ప్రత్యక్షంగా తయారు చేసి చూపించడం జరిగింది. మనం ప్రతిరోజు ఆహారంలో తీసుకోవడం వలన కలిగే లాభాలను లబ్ధిదారులకు, గ్రామస్థులకు ఒక్కొక్క దాని గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత, సెక్టార్ సూపర్వైజర్ రాధ, మెడికల్ ఆఫీసర్, జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, సఖి కేంద్రం రజిత, అంగన్వాడీ టీచర్లు, గర్భిణిలు, బాలింతలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# గిరిజన శక్తి రాజ్యాంగ రక్షణ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ....గిరిజన శక్తి -రాష్ట్ర అధ్యక్షులు డా.వెంకటేష్ చౌహాన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 11 .....ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బషీర్ బాగ్ చౌరస్తా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ లోనీ సచివాలయం పక్కన ఉన్న 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున గిరిజన శక్తి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణకై భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలపడం జరిగింది. నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద అణగారిన, గిరిజన దళిత బహుజన వర్గాలకు అన్యాయం చేస్తూ భవిష్యత్తులో వారికీ రిజర్వేషన్లను లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని అలాగే గిరిజనుల భాషలను గుర్తించకుండా అవమానిస్తుందని ఎన్నో ఏళ్ల నుంచి బంజారా భాష “గోర్ భోలి”ని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ఈ దేశంలో ఉండే సబ్బండ వర్గాల ప్రజలకు ఉంది అని కోరారు . ఈ రాజ్యాంగ రక్షణ ర్యాలీ కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరు గౌరవప్రదమైన సూటు కోటు వేసుకొని,రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రావాలని కోరడం జరిగిందీ. మరో ముఖ్య అతిధి గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి సుమారు 12 ఏళ్ల అయినా పేదవారి అకౌంట్లో నల్లధనం తీసుకొచ్చి వేస్తానని చెప్పి బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అలాగే ప్రైవేట్ సెక్టార్లో రిజర్వేషన్ ఇవ్వకుండా కుట్ర చేస్తుందని, నేడూ మోడీ అంబానీ ,అదానీలకు వత్తాసు పలుకుతూ దేశాన్ని మొత్తం ప్రైవేట్ సెక్టార్ చేస్తున్నారని తెలియజేశారు. గిరిజన హక్కుల కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలుపడం జరిగింది. గిరిజన శక్తి నాయకులు శ్రీమన్ నాయక్. మహేష్ నాయక్. ఈ ర్యాలీ కి మద్దతుగా. బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్. ముస్లిం జేఏసీ రాష్ట్ర నాయకులు ఖదీర్.సలీమ్.ఎరుకల జేఏసీ రాజేష్.మాదిగ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు



గణేష్.తెలంగాణ ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐతరాజు అభేందర్ .దళిత్ యూత్ ఫోర్స్ అధ్యక్షులు కొండ్రపల్లి రమేష్.బి. సి. నాయకులు వేమూలూరి చారి. గిరిజన నాయకులు నాము నాయక్.మద్దతుగా ఇవ్వటం జరిగింది.గిరిజన నాయకులు తరుణ్. నిఖిల్. భరత్.ఉమేష్ సోమేశ్.తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితాంబిక శక్తిపీఠంలో వైభవంగా దివ్య పుష్పయాగం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 12

పౌర్ణమిని పురష్కరించుకొని రాయికల్‌లోని శ్రీ లలితాంబిక శక్తిపీఠంలో శ్రీ రామకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ లలితాంబికకు దివ్య పుష్పయాగాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. వేలాది సువాసనగల రంగురంగుల పుష్పాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. శ్రీమహాలక్ష్మీ గణపతి, గాయత్రీ అమ్మవారికి, శివలింగంకు, పంచముఖ ఆంజనేయ స్వామికి, దక్షిణామూర్తి, దత్తాత్రేయస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్పయాగంలో భాగంగా శ్రీ లలితాంబికాదేవికి వివిధ రకాల పుష్పాలతో కన్నుల పండువగా పుష్ప యాగం నిర్వహించారు. పుష్ప యజ్ఞం అనేది శ్రీ లలితాంబికా దేవికి అంకితం చేయబడిన ఒక గొప్ప పుష్ప సమర్పణ కార్యక్రమమని శ్రీరామకృష్ణ గురూజీ ఉద్భోదించారు. ఈ పవిత్ర ఆచారం దైవతల్లికి పూర్తిగా లొంగిపోవడాన్ని సూచిస్తుందన్నారు. ప్రతి పువ్వు హృదయపూర్వక ప్రార్థన, ప్రగాఢ కృతజ్ఞతను సూచిస్తుందని తెలిపారు. లలితామ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. అనంతరం పుష్పయజ్ఞం కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు


సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 12... మెట్టుగూడ డివిజన్లోని చిలకలగూడ లో ఉన్న శ్రీ మురళీధర హనుమాన్ దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం మురళీధర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.అదేవిధంగా చిలకలగూడలోని మురళీధర్ హనుమాన్ దేవాలయంలో చాలీసా పారాయణం చేసారు.



## హనుమాన్ స్వాములకు పండ్లు, మజ్జిగ, చల్లని నీరు పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని వివిధ గ్రామాల నుండి హనుమాన్ చిన్నజయంతిని పురస్కరించుకొని పాదయాత్రగా కొండగట్టుకు వెళ్తున్న హనుమాన్ స్వాములకు రాయికల్ మండలం అల్లీపూర్ వద్ద అత్తినేని రాజన్న-అనసూర్య, అత్తినేని వెంకటేష్-వనిత, చార్విక్ ఆధ్వర్యంలో పండ్లు, చల్లని త్రాగు నీరు, మజ్జిగ పంపిణి చేయడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమాన్ స్వాములు కాలీనడకన కొండ గట్టుకు వెల్తున్న క్రమంలో వారికి పండ్లు, చల్లటి నీరు, మజ్జిగ అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మని, జ్యోతి, శ్యామల, శేఖర్, భూమన్న, రమేష్, అనుమల్ల మల్లేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## లాలాపేట్ వీర హనుమాన్ వ్యాయాంశాల ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 12.... లాలాపేట్ వీర హనుమాన్ వ్యాయాంశాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం వందలాదిమంది భక్తులకు అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌలి కార్ మహేష్,కిరణ్, శ్రీకాంత్, లడ్డు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అతిధుల కోలాహలం మధ్య రాపర్తి క్రిత్య గౌడ్ 7వ జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన రాపర్తి సురేష్ గౌడ్ -ఉషశ్రీ దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, పూర్ణ నంది తెలుగు తేజం అవార్డు గ్రహీత, రాపర్తి సురేష్ గౌడ్ –ఉషశ్రీ దంపతుల కూతురు రాపర్తి క్రీత్య గౌడ్ 7వ పుట్టినరోజు వేడుకల్ని తన నివాసంలో అతిధుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, రాపర్తి క్రిత్య గౌడ్ మిత్ర బృందం,కేక్ కట్ చేయించి. చిన్నారి కి రాపర్తి సురేష్ గౌడ్ –ఉషశ్రీ తల్లితండ్రులు చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ క్రీత్య గౌడ్ చిట్టితల్లి ఎప్పుడు సంతోషంగా ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని, నీ భవిష్యత్తు మరింత శోభాయమానగా ఉన్నతంగా నీవు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఇలాగే అమ్మానాన్న ఆశీర్వాదములతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని తెలిపారు. రాపర్తి క్రీత్య గౌడ్ జన్మదిన వేడుకలకు బంధుమిత్రులు, చిన్నారులు పాల్గొన్నారు



## ఉషోదయ ఆధ్వర్యంలో అరటి పండ్లు మజ్జిగ ప్యాకెట్లు వితరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఉషోదయ యూత్ ఆధ్వర్యంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్న అంజన్న స్వాములకు ఉషోదయ యూత్ ఆధ్వర్యంలో అరటిపండ్లు, మజ్జిగ ప్యాకెట్లు , వితరణ చేయడం జరిగింది. అంజన్న స్వాములు పాదయాత్ర చేసుకుంటూ శ్రీరామ జయరామ జయ జయ రామ నినాదాలతో పాదయాత్ర కొనసాగించడం జరుగుతుంది. కార్యక్రమంలో అనుమల్ల రాజ్ కుమార్ , రాజశేఖర్, అత్తినేని సురేష్, కర్నే రాకేష్ (జానీ) బొమ్మకంటి,ఉమేష్,సోమ శ్రీను గోగికర్ హారీష్, రేపాక రమేష్, జలంధర్, తదితరులు ఉషోదయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.





## తాజ్ పూర్ లో వైభవంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర

### అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్న- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, గ్రామ యువకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో హనుమంతుని ప్రతిమను ప్రత్యేకంగా పూలతో అలంకరించి రథంపై పెట్టి శుభ యాత్రను ప్రారంభించారు. హనుమాన్ శోభాయాత్రకు గ్రామ యువకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమంతుడు అచంచలమైన విధేయతకు ప్రతిరూపం. శక్తి చైతన్యానికి ప్రతీక, అతిబల పరకరమవంతుడైన హనుమాన్ తన యొక్క వీరత్వానికి,శ్రీరామునిపై ఉన్న అపారమైన భక్తికి నిలువెత్తు రూపం.రామునిపై ఉన్న ప్రేమ,భక్తిని శ్రీరాముని అమరత్వాన్ని నిర్ధారించడానికి హనుమాన్ తన శరీరం మొత్తాన్ని సింధూరంతో నింపిన మహా భక్తుడు. వీర హనుమాన్ అని అన్నారు. హనుమాన్ జయంతి శోభాయాత్రలో గ్రామ యువకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు